COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com - web: cpimap.org

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

తేది: ఆగష్టు 2, 2016.

# ప్రత్యేకహోదా బంద్‌లో పాల్గొన్న ప్రజలకు అభినందనలు

# - అరెస్టులకు ఖండన

రాష్ట్రానికి ప్రత్యేకహోదాను నిరాకరించిన బిజెపి వైఖరికి మరియు కేంద్రంపై పోరాటాన్ని నీరుగారుస్తున్న టిడిపి వైఖరికి నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాపితంగా బంద్ పాటించారు. బంద్‌లో పాల్గొన్న ప్రజలకు, వర్తక, వాణిజ్య, ఉద్యోగ, కార్మిక తదితర వర్గాలకు సిపియం రాష్ట్ర కమిటీ అభినందనలు తెలుపుతున్నది.

బంద్ సందర్భంగా రాష్ట్రంలో అనేకచోట్ల సిపిఐ(యం), సిపిఐ మరియు ఇతర పార్టీల కార్యకర్తల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం.

రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలను, ప్రజలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చే బదులు టిడిపి ఒంటెత్తుగా వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రయోజనాలకన్నా బిజెపితో చెలిమికే ప్రాధాన్యతనిస్తున్నది. బిజెపి రాష్ట్రానికి ప్రత్యేకహోదా నిరాకరిస్తున్నది. విభజన చట్టం ప్రకారం నిధులను సైతం విడుదల చేయడంలేదు. ఈ రెండు పార్టీల వైఖరులనీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విభజన సందర్భంగా చేసిన హామీల అమలుకోసం వామపక్షాలతో సహా అందరూ ఐక్య ఉద్యమం కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)

రాష్ట్ర కార్యదర్శి